# ప్రతిభ

"ఏటోయ్! ఎంకటేసరులూ! యీపొద్దు గాలిటేపు మల్లింది? రా, కూకో" అన్నాడు సింహాచలం పొగాకు పాయ తొడ మీద పెట్టి సరిచేస్తూ.

వెంకటేశ్వర్లు నవ్వుతూ వచ్చి సింహాచలానికి ఎదురుగా కూర్చున్నాడు.

సింహాచలం పొగాకు వ్యాపారంలో లక్షలు గడించేడు. తన హయాంలో వందెకరాల పొలం కొన్నాడు. ఓర్వలేని వారెన్ననుకున్నా ఏదో రూపంలో అతని సహాయం పొందనివారు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో అరుదు.

యవసాయం పూరాగా వొగ్గేసి పట్నంల యాపారం ఎడతావంట! నా మీద కాంపిటీసనేటి?

యవసాయంల ఏటుందినే? పోతే కట్టం మిగులుద్ది. నీ బాబు బతుకంతా యవసాయం సేసినాడా? ఏటి కూడేసినాడు? నోటు నేకుండా దినం ఎల్లిదీసినాడనొ్క. మరి మీ తాతొగ్గేసిన నాలుగు మడిసెక్కలు గొర్రె తోకనాగ ఎదుగు బొదుగు నేకున్నాయి! నువ్వజ్జిరం నాటోడివి! సురుకైనోడివి. నీలాటోడు యాపారం సేస్తే లచ్చిమి పాలు పొంగినట్టు పొంగుద్ది.

గుమ్మదాసుం జూడు! ఆడేటి? ఆడి బతుకేటి? పట్నంల ఆడు కైరేతీ సత్తరం కాడ పొయ్యేట్టి మిరపకాయ బజ్జీ లేసేవోడు! యీ పొద్దు పట్నంల ఆడ్ని మించిన నచ్చాదికార్నేడు. ఆడు ఈ మద్దె పట్నంలో ఎన్ని కంపెనీ లెట్నాడో దెల్సా? కారు నేందే కాలు బయటెట్టడు. వూరు బయలెల్తే యిమానంల దిరిగేది. ఆడి ఆడ సెకరటరీ సెలవియ్యందే ఆడి పెల్లాం కూడ ఆడ్ని సూడ్డానికిల్లేదు.

పోనీ ఆడి నంగతొగ్గేయి, ఆడు బెమ్మ సెవుడు కంపనాటోడు. సత్రాది మీ దాడేసినా ఏరుదన్ని నెగిసిపోయేరకం!"

మన మల్లేసు సూడు? వొంతెమకాడ వోటేలెట్నాడే! ఆడు!

ఆడి బాబు మనూర్ల సొమ్ముల్దోలేవోడు. ఈ మల్లేసుగాడు సిన్తనమల బక్కలెంట దిరిగి పేడ కూడేసేవోడు. ఆడి బాబుని గొట్టాలమ్మ దీసీగానే ఈడు యాపారంల దిగేడు. ఏటొడ్డున నాలుగు రోడ్ల జన్సన్‌కాడ సెట్టు కింద టీ దుకానం ఎట్టాడు. అప్పటికింకా వొంతెన నెగనేదువే. వొంతెన నెగకుండానే యీ డోటేలు బవనం నెగిసీసినాది. ఎట్టాగని అడక్కు!

మల్లేసుగాడు మా గొప్ప సురుకు, సురకత్తినాటోడు. ఏ పన్జేసినా మన సేతులు మసి నేకుండా సూడాలంటాడు.

ఓ సుట్టేటయిందసుకున్నావు? ఆడోటేల్లో పాత్తపేలా నల్లబేపి దిరగేసీసింది. పాలన్నీ మట్టేల గలిసేయి. వూర్ల దిరిగి పాత్తెచ్చే నోపల మూడు బస్సుల బేరం సెడింది. సెడిన బేరానికి ఆడిసారించనేదు. బేపి యిల్లు మరిగిందంటే మరొగ్గదు. పొద్దోయి వొంతెన కూలోల్లకి నల్లబేపిని జూపి ఎర్రిబేపి! ఎర్రిబేపి! అని జెప్పి దాని పని పట్టింసేసినాడు!

మరి ఈ డోటేలుకాడ ఆగందే ఏ బస్సూ ముందుకెల్దు. ఏటొడ్డు పొలాలు అటేపూ ఈడే కొనీసినాడు.

అంచాత యాపారంల సెడినోడు నా ఎరికిన్నేడు.

"నువ్వొచ్చిన పనేటో నా కెరిక నేదనుకోకు. యాపారానికి మదుపులు గావాల్న. నీకియ్యడానికి నాకేటబ్బెంతరం నేదు. నువ్వు పై వోడివేంగావు! గావల్సినోడివే. సుట్టపోడివి. నానోయిసయం సెప్తానినుకో, అప్పుజేసి మాత్తరం యాపారం సెయ్యమోక వొడ్డీ నిన్దినేత్తాది. నువ్వెటూ యవసాయం సెయ్యనంటివి ఆ మడిసెక్కలెందుకు. అమ్మీ! ఆ సొమ్ము ఎట్టి ఏపారం సెయ్యి! నా సాయం నాను సేస్తాను. ఏటంటావు?

వూర్ల ఎగస్పారిటీ వోడు ఆటికి నాలుగేలు సేనుకోమన్నాడా! మరో నాలుగొందలేసుకొని అయి నాపేర రాయించేయి. కరుసులు నేనెట్టుకుంటా! నువ్వు పై వోడివిగాదు సుట్టపోడివే! రేపు పెందిలొచ్చి సొమ్ము తీసుకో"

★ ★ ★

"వూర్ల పెద్దమనుషుల్ని ఎంటేసు గొచ్చేవు? యాపారం ఎలాగుంది ఎంకటేసరులూ! రండి కూకోండి"

"ఆడి బొందనాగుంది. ఆడి కేపారవేటి సిమ్మాసెలం? నువ్వు పెద్దోడివి! పైగా సుట్టపోడివి. బుద్ది సెప్పాల్సింది! ఆడికి నాలుగు కతలు సెప్పి సొమ్ము సేతల ఎట్టి మడిసెక్కలు రాయింసేసికున్నావు. ఈడు పట్నంల సొమ్మెట్టి జలసాసేసేస్తన్నాడు. యీడి తల్లి పెల్లాం గోలెడుతన్నారు!"

"సూడు సిమ్మాసెలం ఏదో సిన్తనం కానుకో నేకపోనాడు. అంచాత నీ సొమ్ము నువ్వు దీసుకొని ఆడి బూవి ఆడి కొగ్గేయి!"

"నాను కతలు సెప్పినానో, నీతులు సెప్పినానో ఆడేటి అరదం సేసుకున్డో ఆణ్ణే

అడగాల. నువ్వు పదారొన్నెల బంగారం వొట్టుకొని బజార్ల కూకున్న, నువ్వు నోరిప్పందే నీ దుక్కు వొవుడూ సూడ్డు. పై వోడుగాదు సుట్టపోడే గదాని ఎగస్పారిటీ వోడిస్తానన్న నాలుగేలకి నాలు గొందలెక్కువేసి కొన్నాను. మరి ఆడిక్కావాలంటే ఎనిమిదేలు యిచ్చి దీసుకోమను. నా కబ్బేంతరవేట్నేదు!"

"ఏటి? ఎనిమిదేలే!? సూడు సిమ్మాసెలం నీకు నాయం గాదు....!"

"నాయం అన్నాయం ఏటుందిందల? నాను జేసేదే యాపారం! ఆ మాత్తరం నాబం నేందే బిజినేస్సే సెయ్యను" అన్నాడు సింహాచలం నిర్మొహమాటంగా.

"అయితే సిమ్మాసెలం, ఎదుటోడికి బొమ్మ కొట్టడవే నేటి బిజినసంతె?"

"బొమ్మో గిమ్మో బిజినెస్సు సేసే ఇంగిలీసోడు మనిక టెంకి జెల్ల కొట్టేడు. అమిరికా వోడు కొడతన్నడు. మా పెద్దోడు అమిరికాలున్నడు ఎరికా? నానెల్లి ఒచ్చినాను అమిరికా. నీకు గిట్టకపోతే ముందల ఆళ్ల చేత బిజినెస్సు మానిపించు!"

'చిత్రగుప్త' 15-5-1953